## ఉచిత వివాహ పరిచయ వేదికను సద్వినియోగం చేసుకోవాలి

కాచిగూడ, మే 16: జియో వివాహ పరిచయ వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 17, 18 తేదీలలో సికింద్రాబాద్ లోని అమృతవాణి కేంద్రంలో నిర్వహించే ఉచిత వివాహ పరిచయ వేదికను సద్వినియోగం చేసుకోవాలని వేదిక అధ్యక్షుడు డాక్టర్ ఎస్. అబ్రహం తెలిపారు. శుక్రవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. 50 వేలకు పైగా ప్రొఫైల్స్ తో 300కు పైగా అసోసియేట్స్‌తో ఈ వివాహ పరిచయ వేదికను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తిగల వివిధ కులాల వధూవరుల తల్లిదండ్రులు తమ పిల్లల పేర్లను నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వివరాలకు 8885073555, 8885428555లో సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని అన్ని కులాల యువతి, యువకులు పాల్గొని వివాహ సంబంధాలను పెంపొందించుకోవాలని కోరారు.

## శుభాకాంక్షలు



వాటర్‌వర్క్స్ ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ చైర్మన్ చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను ఆయన కార్యాలయంలో అసోసియేషన్ ప్రతినిధులు కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు అసోసియేషన్ అధ్యక్షులు జి లక్ష్మీనారాయణ పుష్పగుచ్ఛాన్ని అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపగా ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.నరసింగరావు, వైస్ చైర్మన్ శంకర్ ప్రకాశ్ వర్కింగ్ ప్రెసిడెంట్లు బి.అశోక్, ఏ ఉదయ్‌కుమార్, కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

– అబిడ్స్, మే 16


## కొవ్వొత్తులతో తిరంగా ర్యాలీ..



ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాచిగూడ, మే 16: ఆపరేషన్ సిందూర్ విజయాన్ని స్మరించుకుంటూ భారతదేశ సైనికుల వీరత్వం, వారి త్యాగాలను స్మరించుకుంటూ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నర్సింగ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రధాని మోదీ ఉపేక్షించవద్దని అన్నారు. అనంతరం పహల్గాంలో చనిపోయిన అమాయకులు, వీర జవాన్లకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపత్కాలంలో ఆర్థిక చేయూత



గోల్నాక క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**• ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్**

గోల్నాక, మే 16: పేదలకు అపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక చేయూతనందిస్తుందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. శుక్రవారం గోల్నాక క్యాంపు కార్యాయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనారోగ్యంతో బాధపడుతూ పలు దవాఖానల్లో చికిత్స పొందిన 28 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన రూ.10లక్షల 32 వేల విలువగల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ఏటా సీఎం సహాయ నిధి వరంలా మారిందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు ఎమ్మెల్యే చెప్పారు.

### నాసిరకంగా పైప్‌లైన్ పనులు..

అంబర్‌పేట : అధికారుల అలసత్వం...కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వెరసి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. చేయాల్సిన పనులు నాణ్యతలేకుండా చేయడంతో కొన్ని నెలలకే బస్తీవాసులు ఇక్కట్లపాలవుతున్నారు. ఇలాంటి ఘటన బాగ్‌అంబర్‌పేట డివిజన్ బతుకమ్మకుంట బృందావన్ కాలనీలో జరిగింది. బాగ్‌అంబర్‌పేట డివిజన్ బతుకమ్మకుంట, బృందావన్‌కాలనీలో ఆరు నెలల క్రితం రూ.14 లక్షల వ్యయంతో కొత్త డ్రైనేజీ పైప్‌లైన్‌ను ఏర్పాటు చేసి పాత పైప్‌లైన్‌ను డమ్మీ చేశారు. అయితే పాత డ్రైనేజీ పైప్‌లైన్ నాలుగు ఫీట్ల లోతులో ఉండగా, కొత్త పైప్‌లైన్‌ను కేవలం రెండు ఫీట్ల లోతులో మాత్రమే ఏర్పాటు చేశారు. ఆ సమయంలో బస్తీవాసులు అభ్యంతరం తెలిపారు. కొత్త లైన్‌ను రెండు ఫీట్ల లోతులో ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ బస్తీవాసుల మాట లు ఖాతరు చేయకుండా రెండు ఫీట్లలోనే పైప్‌లైన్ ఏర్పాటు చేసి పైన మట్టి పోసి వదిలేశాడు.

**రోడ్డు పనుల కోసం తవ్వుతుండగా..**

ఇదిలా ఉండగా వారం రోజుల క్రితం ఇదే బస్తీలో అధ్వానంగా మారిన రోడ్డు స్థానంలో కొత్త రోడ్డును నిర్మించేందుకు ఎమ్మెల్యే ఇటీవల పనులను ప్రారంభించారు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ జేసీబీని తీసుకువచ్చి పాత రోడ్డును తవ్వడం మొదలుపెట్టాడు. దీంతో రెండు ఫీట్ల లోతులో ఏర్పాటు చేసిన డ్రైనేజీ పైప్‌లైన్ పగిలిపోయింది. మ్యాన్‌హోళ్లు మూసుకుపోయి మట్టి మొత్తం చేరింది. పైప్‌లైన్ నుంచి మురుగు బయటకు వెళ్లడం లేదు. దీంతో బస్తీవాసులు తాము చెప్పినా వినకుండా వాటర్‌వర్క్స్ అధికారులు, కాంట్రాక్టర్ ఆరు నెలల క్రితం డ్రైనేజీ పైప్‌లైన్‌ను కేవలం రెండు ఫీట్ల లోతులో ఏర్పాటు చేశారని, దాని కారణంగానే ఇప్పుడు ఈ దుస్థితి తలెత్తిందని వాపోయారు. మొత్తం డ్రైనేజీ సిస్టం మార్చిన తర్వాతనే కొత్త రోడ్డును వేయాలన్నారు. అప్పటి వరకు రోడ్డు పనులు ఆపేయాలని చెప్పారు. పక్కనే ఉన్న సాయిమధురానగర్‌లో రోడ్డు పనులు ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డిని తీసుకెళ్లి పరిస్థితిని చూపించారు.

### పైప్‌లైన్ వేసిన తర్వాత రోడ్డును వేయండి..

బస్తీ వాసుల ఫిర్యాదుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత వాటర్‌వర్క్స్ అధికారులకు విషయాన్ని చెప్పారు. మొదట పైప్‌లైన్ వేసిన తర్వాతనే రోడ్డు నిర్మాణం చేపట్టాలనిఅన్నారు. బస్తీవాసులను ఇబ్బందులకు గురి చేయవద్దని కాంట్రాక్టర్ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు.



పగిలిన పైప్‌లైన్‌ను చూపిస్తున్న బస్తీవాసులు

## తిరంగా ర్యాలీని విజయవంతం చేయండి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న డా.ఎన్.గౌతంరావు తదితరులు

అంబర్‌పేట, మే 16 : మనం సైతం దేశం కోసం.. ఈ నెల 17వ తేదీ శనివారం ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహిస్తున్న తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ ఓయూ చౌరస్తా వద్ద బీజేపీ నేతలు కరపత్రాలను పంపిణీ చేశారు. ఆ పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు, నాయకులు నాగరాజచారి, పి. గోవర్ధన్‌రెడ్డి, ఉమాశంకర్, సి.కృష్ణాగౌడ్, కెంచె చంద్రశేఖర్, చుక్క జగన్, అంజయ్య, కోడూరి సురేశ్, అడపా చంద్రమౌళి, ఏడెల్లి బాలు, షరీఫ్ భాయ్, బి.శివ, ఆర్.రాంరెడ్డి, ఎల్.శ్రీనివాస్, తలారి శివ తదితరులు వాకర్స్‌కు కరపత్రాలను అందజేశారు.

## విష్ణు విలాసము భక్తి గానం



భక్తి గానం గోష్టిలో పాల్గొన్న పి.ఎం.కె. గాంధీ

రవీంద్రభారతి, మే 16 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మోహన ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు, మొల్ల, పోతన, ఘంటసాల వైకుంఠంలోని లక్ష్మీనారాయణ సన్నిధిలో భక్తి గానం విష్ణు విలాసము కార్యక్రమం శుక్రవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలచారి, ట్రాఫిక్ డీసీపీ తేజావత్ రామ్‌దాస్, కోలేటి దామోదర్ గుప్త విచ్చేసి విష్ణు విలాసము, కూచిపూడి నాట్యహేల కార్యక్రమాలను ప్రారంభించారు. సభకు ముందు పి.ఎం.కె. గాంధీ బృందం ఆధ్వర్యంలో అన్నయయ్య సంకీర్తనల గోష్టి వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో మోహన ట్రస్ట్ వ్యవస్థాపకులు డా.ముదిగొండ శివప్రసాద్, శ్రీదేవి గాయత్రి, ఉష, హనుమంతరాయశర్మ, భాగవతల చక్రవర్తి పాల్గొన్నారు

## భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి



స్థలం కబ్జాకు యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న యాదవ సంఘం ప్రతినిధులు

కార్వాన్, మే 16: తమకు ప్రభుత్వం 30 ఏండ్ల క్రితం కేటాయించిన స్థలాన్ని కొందరు భూ కబ్జాదారులు కబ్జాకు ప్రయత్నిస్తున్నారని వారి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ కార్వాన్ యాదవ సంఘం అధ్యక్షుడు బోడి అశోక్‌కుమార్‌యాదవ్ శుక్రవారం కార్వాన్ కార్పొరేటర్ ఎం. స్వామి యాదవ్‌తో పాటు సంఘం ప్రతినిధులతో కలిసి టప్పాచబుత్రా పోలీసులకు, ఆసిఫ్‌నగర్ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్వాన్ యాదవ సంఘానికి 30 ఏండ్ల క్రితం అప్పటి ప్రభుత్వం స్థలం కేటాయించిందని తమ ఆధీనంలో స్థల్ల తమ ఆదీనంలో ఉన్నట్లు యాదవ సంఘం ప్రతినిధులు తెలిపారు. అయితే కొన్ని రోజులుగా రాంసింగ్‌పురాకు చెందిన సినోద్ సింగ్ అనే భూ కబ్జాదారుడు తన అనుచరులతో కలిసి తమ స్థలానికి డూప్లికేట్ పత్రాలు సృష్టించి స్థలాన్ని తన ఆధీనంలోకి తీసుకునేందుకు కొందరు గూండాల సహకారంతో కుటిల యత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం కొందరు గూండాలు సినోద్ సింగ్ నేతృత్వంలో స్థల స్వాధీనం కోసం విఫల యత్నం చేశరన్నారు. దీంతో వెంటనే తమ యాదవ సంఘం ప్రతినిధులమంతా పెద్ద సంఖ్యలో చేరుకొని అడ్డుకున్నామన్నారు. ఈ విషయమై పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ యాదవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంగీత, సాహిత్య విశిష్ట వ్యాస సంపుటి ఆవిష్కరణ



సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

రవీంద్రభారతి, మే16 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, మరువం–చర్చావేదిక ఆధ్వర్యంలో శుక్రవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో పఖ్యాత వయోలిన్ కళాకారుడు, సంగీత విద్యాంసులు, మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల పూర్వ అధ్యక్షుడు శ్రీద్వారం దుర్గాప్రసాదరావు రచించిన జీవాళి సంగీత, సాహిత్య, జీవన అనుభవాల విశిష్ట వ్యాస సంపుటి ఆవిష్కరణ, ఆత్మీయ సంభాషణ కార్యక్రమం అత్యంత వైభంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా విఖ్యాత వైణికులు అయ్యగారి శ్యామసుందరం, సంగీత ఆచార్యులు పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రాధా సారంగపాణి, నిడగంటి కృష్ణబాబు, లలిత సంగీత ప్రయోక్త శ్రీ కలగా కృష్ణమోహన్, శ్రీ ద్వారం సత్యనారాయణ రావు తదితరులు హాజరై జ్యోతిప్రజ్వలనం చేసి పలువురు సంగీత గురువులకు శాలువాలతో సత్కరించి మెమొంటోలు అందజేశారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ శ్రీ ద్వారం దుర్గా ప్రసాదరావు గొప్ప వయోలిన్ సంగీత విద్యాంసుడే కాక గొప్ప సాహితీ వేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మరువం చర్చావేదిక నిర్వాహకులు సుమన స్పతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



బ్రహ్మోత్సవాల బ్రోచర్‌ను విడుదల చేస్తున్న కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి జీవన్ సింగ్, ఆలయ ట్రస్టీ ఎస్. టీ చారి, ప్రతినిధులు తదితరులు

జియాగూడ, మే 16 : జియగూడ శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించ డం హర్షణీయమని గ్రేటర్ హైదరాబాద్ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు, కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్ అన్నారు. శుక్రవారం జియగూడ శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల బ్రోచర్లను ఆలయ ఫౌండర్ ట్రస్టీ ఎస్. టీ. చారి, ప్రతినిధి శేషాచారి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస రంగనాథార్యులు, బద్రీనాథ్‌చారి శ్రీ రంగనాథ సేవా సమితి సభ్యులతో కలిసి విడుదల చేసారు. అనంతరం ఆలయ ప్రతినిధి శేషాచారి మాట్లాడుతూ... 19 వ తేదీన శ్రీ రంగనాథ స్వామి మూల విరాట్టు ప్రాణ ప్రతిష్ఠ, సాయంత్రం నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమై 25తేదీ వరకు జరుగుతాయని అన్నారు.

**20న గరుడ ప్రసాదం పంపిణీ..**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా 20వ తేదీ ఉదయం 10 గంటలకు గరుడ ప్రసాద పంపిణీ కార్యక్రమం ఉంటుంది. సంతానం కాని మహిళల కోసం ప్రత్యేకంగా విశిష్ట పూజలు నిర్వహించి గరుడ ప్రసాదం ఇవ్వబడుతుందని తెలిపారు.

**22న శ్రీరంగనాథ కల్యాణం..**

22న సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.

**23 న స్వామివారి రథోత్సవం..**

శ్రీరంగనాథ స్వామి వారి రథోత్సవం దేవాలయ ప్రాంగణం నుంచి ప్రారంభమై పురాణాపూల్ చారస్తా వరకు ఊరేగింపు కొనసాగుతుందన్నారు. అలాగే 24 న చక్రస్నానం, 25న పుష్ప యాగం, సాయంత్రం 108 కళాశాలతో దేవేరులకు మహా అభిషేకం, మహా పూర్ణాహుతి 28 న 1001కళాశాలతో సహస్ర కళాశాభిషేకంతో ఉత్సవ సమాప్తి అవుతుందని తెలిపారు.

## విద్యుత్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం, మే 16 : విద్యుత్ లైన్లో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీఏడీ ఓ ప్రకటనలో తెలిపారు.

**ఉదయం 9 నుంచి 9 : 30 గంటల వరకు**

అహ్మద్నగర్ మాసబ్ ట్యాంక్ గార్డెన్ టవర్స్ పోలీస్ మెస్ ఖాజామెన్షన్, ఖాదీ బోర్డు ఖాజా నగర్ ఫస్ట్ లాన్సర్, డైమండ్ హోటల్బాజల్ రెసిడెన్సి, బంజారా ఫంక్షన్ హాల్ ప్రాంతాలు.

**ఉదయం 9 నుంచి 11 గంటల వరకు**

ఏసీ గార్డ్స్ ఎస్బీఐ బ్యాంకు, ఐడీబీఐ క్వార్టర్స్, ఏషియన్ అపార్ట్మెంట్, బజార్ ఘాట్ చర్చ్, ఏ బ్యాటరీ లైన్, బిలాల్ మస్జిద్, అపెక్స్ ప్రింటింగ్ ప్రెస్, పోలీస్ క్వార్టర్స్ శాంతినగర్, పిక్చర్ హౌస్, గోకుల్ నగర్, గ్లోరీ థియేటర్, శాంతినగర్ లకిడికాపూల్ మున్సిపల్ కమిషనర్ ఆఫీస్, గంగ జమున హోటల్ తదితర ప్రాంతాలలో విద్యుత్ ఉండదు.

**మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు**

బజార్ ఘాట్ హనుమాన్ టెంపుల్, హిమాలయ హోటల్, నీలోఫర్ హోటల్, రెడ్ హిల్స్ వాటర్ వర్క్స్ లైన్ ప్రాంతాలు.

**9:30 నుంచి 10:30 గంటల వరకు**

గోకుల్‌నగర్, కైలాశ్‌నగర్, షాద్నగర్, ఫిరోజ్ గాంధీ నగర్‌నాలా, ఇందిరానగర్, మోసంపుర గ్లోరీ థియేటర్, హసన్ నగర్ విజయభాగ అపార్ట్మెంట్స్, అంబా హాస్పిటల్, ఏవీ కాలేజి వెనుకవైపు మల్లేపల్లి, ఫతే దర్వాజా,చోటా బజార్సెం,ట్రల్ బ్యాంక్, గోల్కొండ మ్యూజియం, పోస్టాఫీస్, సాత్ గల్లీ, బడా బజార్, ధాన్కోట ప్రాంతాలు.

**10 నుంచి 10: 30 గంటల వరకు**

ప్రో ఆగ్రో సీడ్స్, సూర్యా నగర్, చాంద్రా ఎన్ క్లవే, మహబూబ్ గార్డెన్, రాహుల్ కాలనీ, ఆడమ్స్ కాలనీ

**10:30 నుంచి 11:00 వరకు**

నాంపల్లి మార్కెట్, యూసుఫ్ దర్గా, ఏ పీ లాడ్జ, హకీంపేట్, అల్ హస్నాత్ కా ల నీ, యూసుఫ్ టెక్డి, మిరాజ్ కాలనీ, మిలిటరీ ఏరియా, మందారరెస్టారెంట్ పాంతాలు.

**3 గంటల నుంచి 3 : 30 వరకు**

లక్ష్మీ నగర్, మధుర హిల్స్, షేక్పేట్ కల్లు కంపౌండ్, నారాయణమ్మ కాలేజీ, అంబేద్కర్ నగర్ కొంత ప్రాంతం, హిల్ కాలనీ, వీవీకాలనీ, ఎల్ఐసీ కాలనీ, ఎంఐజీహెచ్, దిల్షాద్ నగర్, క్రాంతి నగర్, అంబా థియేటర్, ఇన్కమ్‌టాక్స్ కాలనీ, రామ్మూర్తి కాలనీ, మెహిదీపట్నం బస్‌డిపో, రేతిబౌలి, ఫుడ్ వరల్డ్ మిడ్ వే కాలనీ, జి. పుల్లారెడ్డి కాలేజీ, సంతోష్‌నగర్, మెహిదీపట్నం, జాన్‌దార్‌నగర్, ఆర్ఎస్ బ్రదర్స్ చందన బ్రదర్స్, చెన్నై షాపింగ్ మాల్ అయోధ్య నగర్ మైహిదీపట్నం బస్సుస్టాప్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

# దోమల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత




డెంగీ అవగాహన ర్యాలీలో పాల్గొన్న బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డి

అంబర్‌పేట, మే 16 : అంబర్‌పేట నియోజకవర్గంలోని పలు డివిజన్లలో అర్బన్ మలేరియా విభాగం ఆధ్వర్యంలో జాతీయ డెంగీ నిర్మూలన దినం సందర్భంగా అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా దోమల ద్వారా వచ్చే వ్యాధులపై బస్తీలు, కాలలలో అవగాహన కల్పించారు. నెహ్రూనగర్‌లో అర్రాస్‌పెంట డాక్టర్ మౌనిక, ఫీవర్ దవాఖాన నుంచి గోవర్ధన్‌రెడ్డి, డీహెచ్ఎం విమల, ఈఎఫ్ఏ పి.వెంకటయ్య, సుపీరియర్ ఫీల్డ్ వర్కర్స్ బొడ్డుపల్లి కిషన్, పోతురు కల్యాణ్‌బాబు, పి.అశోక్, ఇబ్రా హీం, ఉపేందర్ పాల్గొన్నారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ బతుకమ్మకుంట ప్రభుత్వ పాఠశాల పరిసర ప్రాంతాలలో జాతీయ డెంగీనివారణదినం ర్యాలీని నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, ఎంటమాలజీ నుంచి ఈఎఫ్ఏ రాఘవేందర్, గోవర్ధన్‌రెడ్డి, ఏఎన్ఎం మెడికల్ ఆఫీసర్ నజీమా, సూపర్‌వైజర్లు పద్మ, శాంతి, బీఆర్ఎస్ నాయకులు జె.బాల్‌రాజు, గోవిందు అర్జున్, వెంకటరమణరాజు, రమేష్, దీప్తి, లావణ్య, సంతోష్‌రెడ్డి, మెగా సాయి తదితరులు పాల్గొన్నారు. నల్లకుంట డివిజన్‌లోని పలు ప్రాంతాలలో కార్పొరేటర్ వై.అమృత పాల్గొని ప్రజలకు డెంగీపై అవగాహన కల్పించారు.

### డెంగీ నివారణపై అవగాహన ర్యాలీ




జాతీయ డెంగీ నివారణ దినం సందర్భంగా జాంబాగ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్

అబిడ్స్ : జాతీయ డెంగీ నివారణ దినం సందర్భంగా జాంబాగ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పరిశుభ్రత పద్ధతుల గురించి ప్రజలకు అవగాహన నిర్వహించారు. జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ ర్యాలీని జెండా ఊపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాకేష్ జైస్వాల్ మాట్లాడుతూ దోమల నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమాజాన్ని డెంగీ రహితంగా ఉంచడానికి అంతా ఐక్యంగా ఉండాలని గోషామహల్ కార్పొరేటర్ లాల్ సింగ్ కోరారు. ఈ కార్యక్రమంలో గంగప్ప, రాజు, దిలీప్, సిబ్బంది పాల్గొన్నారు.

### పరిసరాల శుభ్రతతో డెంగీ నివారణ..

కాచిగూడ : పరిసరాల శుభ్రతతోనే డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చని, అందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కాచిగూడ కార్పొరేటర్ ఉమా యాదవ్ అన్నారు. జాతీయ డెంగ్యూ వ్యాధి దినోత్సవం సందర్భంగా బర్కత్పురాలోని అంజయ్య పార్క్ పరిసర ప్రాంతాల్లో డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ శుభ్రతను పాటించాలని, ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రమేశ్‌యాదవ్, నరేందర్, శేషునారాయణ, రాజశేఖర్‌రెడ్డి, బసవరాజ్, సుభాష్‌పటేల్, అరవింద్, భీమ్రాజ్, సాగర్, సంతోష్, సూరి, రవి యాదవ్ పాల్గొన్నారు.

### డెంగీపై అవగాహన ర్యాలీ..

మెహిదీపట్నం : దోమల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోన్ సర్కిల్ సీనియర్ ఎంటమాలజిస్ట్ గంగప్ప అన్నారు. శుక్రవారం నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్లో దోమల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. దోమలు పెరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దోమలు పెరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జాఫర్ ఖాన్, ఏఈ నూరుల్లా, ఎంటమాలజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




నెహ్రూనగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంటమాలజీ సిబ్బంది, డాక్టర్ మౌనిక




మల్లేపల్లిలో డెంగీపై నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న సీనియర్ ఎంటమాలజిస్ట్ గంగప్ప

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ, మే 16: రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(35)శుక్రవా రం ఉప్పుగూడ..యాకత్ పుర రైల్వే స్టేషన్‌ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కాచిగూడ రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతిని ఒంటిపై చుక్కల చొక్కా, నీలి రంగు ప్యాంటు ధరిం చి, ఎత్తు 5.5 ఉన్నట్లుతెలిపారు. వ్యక్తి వివరాల కోసం 8712658584లో సంప్రదించాలని రైల్వే పోలీసులు తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కాచిగూడ, మే 16 : దవాఖానలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణాచారి వివరాల ప్రకారం.. యాకత్ పురకు చెందిన షేక్ అజి అలీ(38)ఈనెల 14వ తేదీ యాపత్ పుర రైల్వే స్టేషన్ సమీపంలో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో తీవ్ర గాయాలతో పడి ఉన్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఉస్మానియా దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు లక్షణాచారి తెలిపారు.